బెంగళూరుకు ఆర్టీసీ బస్

మెహిదీపట్నం, మే 29 : మెహిదీపట్నం డిపో పరిసర ప్రాంత ప్రజలకు మియాపూర్-1 డిపో నుంచి బెంగళూరుకు (మార్తాహల్లి) లహరి ఏ/సి స్లీపర్ కమ్ సీటర్ బస్సును శుక్రవారం నుంచి మెహిదీపట్నం మీదుగా నడుపుతున్నట్లు డిపో అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెబీ, ఎస్ఆర్ నగర్, హైటెక్‌సిటీ ప్రయాణికుల నుంచి మియాపూర్, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట, మెహిదీపట్నం పిల్లర్ -60, శంషాబాద్ మీదుగా 18:30 నిమిషాలకి మియాపూర్ నుంచి బెంగళూరుకు నడుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మెహిదీపట్నం డిపో మేనేజర్ కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

ఎం. మట్టయ్య, ఏసీపీ

అబిడ్స్, మే 29 : సుల్తాన్ బజార్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని సుల్తాన్ బజార్ ఏసీపీ మైనం మట్టయ్య అన్నారు. ఈ మేరకు గురువారం రామ్‌కోఠిలోని ఏసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ..ఇటీవలే ఏసీపీగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. సుల్తాన్ బజార్ సబ్‌డివిజన్ పరిధిలో అప్జల్ గంజ్, నారాయణగూడ, సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లు వస్తాయన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఇన్ స్పెక్టర్, ఎస్ఐలకు సూచించారు.

మళ్లీ కేసీఆర్ అధికారలోకి రావడం ఖాయం

ఉప్పు సుధాకర్

అంబర్‌పేట, మే 29 : కేసీఆర్ మళ్లీ అధికారలోకి రావడం ఖాయమని 1969 ఉద్యమకారుడు ఉప్పుసుధాకర్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్‌ను జనాల్లోకి లాగడం చాలా బాధాకరమని తెలిపారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని, ఇప్పటికైనా తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ వెంట నిలబడాలని చెప్పారు.

వీధి దీపాలకు మరమ్మతులు

వీధిదీపాలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

అంబర్‌పేట, మే 29 : బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని పలు బస్తీలలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని ఆయా బస్తీవాసులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే విషయాన్ని వీధి దీపాల నిర్వహణ ఏఈ సౌమ్యకు చెప్పి వెంటనే పాడైపోయిన వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో గురువారం డివిజన్‌లోని కుమ్మరివాడి, గజానంద్‌గడ్డ, ధోబీగల్లీ, సిద్ధిఖ్ ఆషూర్‌ఖానా తదితర బస్తీలలో సంబంధిత శాఖ సిబ్బందితో కలిసి బీఆర్ఎస్ నేత కెంచె మహేశ్ వీధి దీపాలను బాగు చేయించారు

బక్రీద్‌కు గోవధ చేయొద్దు

- శాంతికమిటీ సమావేశంలో కాచిగూడ ఏసీపీ హరీశ్‌కుమార్

అంబర్‌పేటలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీ హరీశ్ కుమార్

గోల్నాక, మే 29: బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కాచిగూడ ఏసీపీ హరీష్‌రావు కోరారు. గురువారం అంబర్‌పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు..ముస్లింలు బక్రీద్‌కనను మతసామరస్య భావనతో జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ చేయవద్దని పశువుల తరలింపు విషయంలో అన్నిరకాల అనుమతులు, నిబంధనలు పాటించాలన్నారు. జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి భద్రతా కారణాల దృష్ట్యా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, కాచిగూడ డీఐ రఘుకుమార్, అంబర్ పేట ఎస్సైలు విజయ్, తరుణ్, మౌనిక, కాచిగూడ ఎస్సైలు సుభాష్, రవి, నరేశ్, సురేశ్ తదిరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ జరుపుకోవాలి..

కాచిగూడ : ముస్లింలు బక్రీద్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కాచిగూడ సీఐ తల్లోజు జోత్స్న విజ్ఞప్తి చేశారు. గురువారం పీఎస్‌లో ఆమె మాట్లాడుతూ.. బస్తీ కమిటీ,పీస్ కమిటీ ప్రతినిధులు శాంతి భద్రతలను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ర్యాలీలు జరుపుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సమస్యలు తలెత్తితే 8712660540లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రేషన్ సక్రమంగా అందేలా చర్యలు

పుష్పలత, సివిల్‌సప్లై అధికారి

అబిడ్స్, మే 29: రాబోయే వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలల సరుకులను ఆహార భద్రత కార్డుదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సక్రమంగా సరుకుల పంపిణీ జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్-4 అసిస్టెంట్ సివిల్‌సప్లై అధికారి పుష్పలత తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ సరుకులను ఆహార భద్రత కార్డుదారులకు జూన్ మాసంలో పంపిణీ చేసేందుకు సరుకులను రేషన్ దుకాణాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్డుదారులు సరుకులు అమ్మడం కానీ ఎవరైనా కొనడం గాని చేస్తే చర్యలు ఉంటాయన్నారు. గోడౌన్ల ద్వారా సరుకులను రేషన్ షాపులకు ఇప్పటికే దాదాపుగా రవాణా జరిగిందని మిగిలిన వాటిని కూడా ఈ రెండు రోజుల్లో పూర్తి చేసి జూన్ ఒకటవ తేదీ నుంచి మొదలుకొని 30వ తేదీ వరకు సరుకుల సరఫరా జరుగుతుందన్నారు. ఈ సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

వ్యవసాయ డిగ్రీలో ప్రకృతి సేద్యం అవసరం

వ్యవసాయ యూనివర్సిటీ, మే 29: ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహించేందుకు దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల డిగ్రీ కోర్సుల్లో దాన్ని చేర్చాలని, అగ్రివర్సిటీల జాతీయ సదస్సులో తీర్మానించినట్లు గురు వారం జాతీయ ఎన్ఐఆర్‌టీపీఆర్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ తెలిపారు. ఇటీవల హైదరాబాదులోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో జరిగిన డీనుల సదస్సులో చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. 45 రాష్ట్రాలకు చెందిన 56 మంది డీన్‌లు, డైరెక్టర్లు హాజరైనట్లు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణాచారి

జాతీయ అవార్డ్ గ్రహీత సుద్దాల అశోక్ తేజ రాసిన దేశభక్తి గీతానికి నృత్య పోటీలలో పాల్గొని నగదు బహుమతులు, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా.కె.వి. రమణాచారి కోరారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆయన కార్యాలయంలో విడుదల చేశారు. వందేభారత్ సేవ్‌ఇండియా మూవీ కోసం జై జై భారత జెండా అనే పాట భారత్, పాకిస్తాన్ పరిస్థితులను ప్రతిబింబిస్తూ సుద్దాల అశోక్ తేజ రాశారు. పెహల్గం ఘటన తర్వాత ఈ పాటలో సాహిత్యం యువత, విద్యార్థుల్లోకి వెళ్లాల్సి ఉందని రమణాచారి పేర్కొన్నారు. నృత్యాల్లో పాల్గొన్న వారు వీడియో తీయాలని డా.రమణాచారి తెలిపారు. కార్యక్రమంలో దర్శక నిర్మాత మల్లం రమేశ్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, సామాజిక కళాకారులు రామడుగు వసంత్, అరుణా సుబ్బారావు, జి.వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మైపాడురాజా తదితరులు పాల్గొన్నారు. దేశభక్తిని పెంపొందించే దిశగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో పోటీలు ఉంటాయని, కళాకారులు, విద్యార్థులు వీడియోలో తమ నృత్యాలు చిత్రీకరించి జులై లోగా కళా రత్న మీడియాకు పంపాలని మల్లం రమేశ్ వివరించారు. పూర్తి వివరాలకు 9866140088నం.లో సంప్రదించాలని కోరారు.

రజతోత్సవాలను విజయవంతం చేయాలి

రజతోత్సవాల పోస్టర్‌ను రిలీజ్ చేస్తున్న టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు

చార్మినార్, మే 29: తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవాలలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కానీ మారుతిసాగర్ పిలుపు నిచ్చారు. ఈ నెల 31న జరిగే టీజేఎఫ్ రజతోత్సవ సంబురాలు సభ నేపథ్యంలో, చారిత్రక చార్మినార్ వద్ద వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్ర కాంక్ష కోసం సాగిన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టులు 14 ఏళ్లపాటు క్రియాశీలకంగా పాల్గొన్నారని, తదనంతరం యూనియన్‌గా ఏర్పడి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని వివరించారు. టీజేఎఫ్ స్థాపించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా రజతోత్సవాలను నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో ఈ నెల 31న నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జీయూ డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్ హజారి, కోశాధికారి యోగానందం, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార నవీన్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమేశ్, టీయూడబ్ల్యూజే ఓల్డ్ సిటీ నాయకుడు తయ్యబ్, అక్బర్ షరీఫ్, మామూ తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ మార్కెట్‌లో 92 సీసీ కెమెరాల ఏర్పాటు

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో సీసీ కెమెరాలను ఏసీపీ మునావర్‌తో కలిసి ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశ్ ముదిరాజ్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్

కార్వాన్, మే 29 : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. మార్కెట్‌లో తీసుకుంటున్న భద్రతా చర్యల్లో భాగంగా మార్కెట్ ప్రాంగణంలో రూ.17.50 లక్షల నిధులతో హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, ఇంద్రారెడ్డి పూల మార్కెట్, రిటైల్ మార్కెట్‌లలో మొత్తం 92 కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ మెరాలను గురువారం చైర్మన్ తలారి మల్లేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నూతన పాలక మండలి చర్యలు తీసుకుంటుందన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, వ్యాపారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మూడు మార్కెట్‌లలో సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని అన్నారు. కుల్సుంపురా డివిజన్ ఏసీపీ మునావర్, ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మీ మాట్లాడుతూ. ప్రతిరోజూ వేలాది మంది గుడిమల్కాపూర్ మార్కెట్‌కు వస్తుండటంతో ఆర్థిక, వ్యాపార లావాదేవీలు అధిక సంఖ్యలో ఉండటంతో సీసీ కెమెరాలు అని వార్యమన్నారు. సీసీ కెమెరాల వల్ల నేరస్తులకు భయం పుడుతుందని దీంతో మార్కెట్‌లో దొంగతనాలతో పాటు నేరాలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ భైరి రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, మార్కెట్ కార్యదర్శి ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఎడారిలో వాన చినుకు' నాటకం

రవీంద్రభారతి, మే 29 : రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సాయి కార్తీకేయ క్రియేషన్స్ కాకినాడ సమర్పించు 'ఎడారిలో వాన చినుకు' నాటకం ప్రదర్శన గురువారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ నాటకానికి రచన శ్రీ శారదా ప్రసన్న, దర్శకత్వం నీహెచ్ మహేశ్ రూపొందించిన ఈ నాటకం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. నాటక సంగ్రహం సురేష్ తన తల్లిదండ్రులు శారదమ్మ, సుందరయ్య తను వృద్ధాశ్రమంలో వదిలేశాడు.అమెరికా నుంచి వచ్చిన మనోజ్ వారిని తన తల్లిదండ్రులుగా దత్తత తీసుకోవాలని అనుకుంటే, సురేశ్ వారిని పాతిక లక్షలకు బేరం పెట్టారు. అది గ్రహించిన తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయమే మా ఎడారిలో వాన చినుకు నాటకం ప్రదర్శన నటులు అద్భుతంగా నటించి ప్రేక్షకుల మనుషు దోచుకున్నారు.నాటకాన్ని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు రమణాచారి దంపతులు విచ్చేసి నాటకాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్ సేనాపతి,సెక్రటరి నటరాజ్, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరుల బోనాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కుమ్మరుల బోనం ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సిరుగుమల్లె రాజువస్తాద్

మెహిదీపట్నం, మే 29 : చారిత్రాత్మక గోల్కొండ కోటలో జూన్ 26వ తేదీన ప్రారంభమయ్యే ఆషాఢమాసం తొలి బోనం రోజు కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో 420 బోనాలను అమ్మవారికి సమర్పించడానికి చేస్తున్న కార్యక్రమం విజయవంతం కావాలని గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ సలహాదారు సిరుగు మల్లె రాజు వస్తాద్ అన్నారు. గురువారం కుమ్మర్ల సంఘం బోనాల ఆహ్వాన పత్రికను ఇబ్రహీంబాగ్‌లో రాజువస్తాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రావుల కోళ్ల విజయకుమార్, కోశాధికారి ధామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు చెలిమెల ప్రేమ్‌కుమార్, కాకులారం శంకర్, నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా తొలి రోజు జరిగే కుమ్మరుల బోనాల ఉత్సవాలకు కాకులారం శంకర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

అహల్యాబాయి జయంతి

అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవంలో స్థానికులు

మెహిదీపట్నం, మే 29 : రాణి అహల్యాబాయ్ హోల్కర్ 300 వ సంవత్సరాల జయంతి ఉత్సవాలను గురువారం రోజు నాంపల్లి అసెంబ్లీ ఆసిఫ్ నగర్ డివిజన్ ఇందిరానగర్‌లోని జగన్నాథ స్వామి మట్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. మహా హారతితో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ సాయి, ఉపాధ్యక్షుడు కిలారి మనోహర్ అధికార ప్రతినిధి అన్నపురం రవి, జూబ్లీహిల్స్ వెంకటేశ్వర నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు అనంత లక్ష్మి, హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాధవి, నాంపల్లి అసెంబ్లీ కోకన్వీనర్స్ దాస శ్రీనివాస్, సుజాత, ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్ష ప్రధానకార్య దర్శులు సి ముకేశ్, సాయి, సీనియర్ నాయకులు మునురాతి రామకృష్ణ, సెంట్రల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఐలయ్య, ఆసిఫ్ నగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మనీష, పవన్, సుకన్య, స్వప్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చార్మినార్, మే 29: వృద్ధుని మృతదేహం లభించిన ఘటన కాలపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మౌనిక తెలిపిన వివరాల ప్రకారం.. అలీ బాగ్‌రోడ్‌లోని షాజీబ్ హాస్పిటల్ సమీపంలో (57)ఏండ్లు గల గుర్తు తెలియని వృద్ధుడు పడి ఉన్నారని సమాచారం అందింది. వెంటనే పెట్రోలింగ్ కానిస్టేబుల్ ప్రసాద్‌గుప్తా ఘటనా స్థలానికి చేరుకుని 108కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది వృద్ధున్ని పరిశీలించి మృతి చెందాడని నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ మౌనిక తెలిపారు. వివరాలకు కాలపత్తర్ పోలీసులను సంప్రదించాలని ఆమె సూచించారు.

డోలక్ కృష్ణ సేవలు మరువలేనివి

జియాగూడ, మే 29 : సాంస్కృతిక రంగానికి డోలక్ కృష్ణ చేసిన సేవలు మరువలేనివని, ఆయన నేడు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకర విషయమని, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగే, మల్లేశం కురుమ అన్నారు, జియాగూడ లోని బుధవారం, శ్రీ రంగనాథ సేవాసమితి కల్చర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత, కురుమ సంఘం నాయకుడు ఉల్పే కృష్ణ అలియాస్ డోలక్ కృష్ణ,(73) అనారోగ్యంతో ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు, విషయం తెలుసుకున్న, కురుమ సంఘం, అధ్యక్షుడు ఎగే మల్లేశం, ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, సెక్రటరీ కొలుపుల నరసింహ, కోశాధికారి కట్ట మల్లేశం, జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, రాష్ట్ర ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ హైదరాబాద్ రీజియన్ అధ్యక్షుడు పూస నరసింహ, కాలే కృష్ణ, కాలే ఆనంద్, కాలే శ్రీనివాస్ డోలక్ కృష్ణ పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం పురానాపుల్ హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియాలు నిర్వహించారు,

సబండ వర్గాల అభ్యున్నతికి సురవరం ప్రతాపరెడ్డి కృషి

జ్యోతి ప్రజ్వలనం చేస్తున్న ప్రణాళికా సంఘం చైర్మన్ డా జి. చిన్నారెడ్డి, డా. నామోజు బాలాచారి, నిర్వాహకుడు పి. బడేసాబ్

రవీంద్రభారతి, మే 29 : సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజిక వేత్త, కవి, రచయిత, ప్రముఖ సంపాదకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు కృషిచేస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. గురువారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో గోల్కొండ సాహితీ కళా సమితి, తెలుగు భాషా చైతన్య సమితి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి129 జయంతి ముగింపు సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ జి.చిన్నారెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి సురవరం ప్రతాపరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. సురవరం ప్రతాపరెడ్డి శతాబ్దం క్రితమే తెలంగాణ గళాన్ని వినిపించారని, అన్ని సామాజిక వర్గాలలో చైతన్యాన్ని రగిల్చిన గొప్ప వ్యక్తి అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. అంతటి మహనీయుడిని పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం అభినందనీయమని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ వెల్దండ నిత్యానందరావు, సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్, సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సరోజినీదేవి, కొండా లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను చిన్నారెడ్డి ఆవిష్కరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


జగన్మోహన్కు సత్కరిస్తున్న కె.ఆర్. రాజ్‌కుమార్

అబిడ్స్, మే 29: టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కె. ఆర్. రాజ్‌కుమార్ కార్యదర్శి ఫక్రుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ డీఎస్సీ యూనిట్ ప్రెసిడెంట్ ఫణి రాజు, టీఎన్జీవోస్ హైదరాబాద్ సిటీ యూనిట్ జాయింట్ సెక్రెటరీ సత్యమూర్తి లతో కలిసి పాఠశాల విద్యాశాఖ కార్యాలయ జేడీ సర్వీసెస్ మదన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన సమస్యలను తరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కేఆర్ రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం ఏఎస్పీడీ రాధారెడ్డిని, ఏడీఎస్ ఎస్ వెంకట్ నర్సమ్మ లను కలిసి వారికి సమస్యలు విన్నవించగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ దేవేందర్ , కోశాధికారి పవన్ బాబు , వైస్ ప్రెసిడెంట్లు ఎం. భాస్కర్ , ఆర్ అశోక్, ముజాహిద్, జాయింట్ సెక్రెటరీలు రమేశ్, సుదర్శన్ , ప్రచార కార్యదర్శులు టి. దిలీప్‌కుమార్‌యాదవ్, ఫిరోజ్, అరుణ జ్యోతి, ఈసీ యోగి, టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డీఈవో హైదరాబాద్ యూనిట్ కోశాధికారి ప్రేమ్, జాయింట్ సెక్రెటరీ జయంతి రెడ్డి, ఈసీ ప్రియదేవ్ ఠాకూర్, సీనియర్ లీడర్లు ఎస్. పవన్ , సూపరింటెండెంట్లు సాగర్, శేషు, శ్రీధర్, రమాకాంత్, జంబయ్య, కిరణ్‌కుమార్, దయాకర్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉమాయాదవ్

అహల్యాబాయి సేవలు చిరస్మరణీయం

కాచిగూడ, మే 29 : సమాజ అభివృద్ధి కోసం అహల్యాబాయి హోల్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. అహల్యాబాయిహోల్కర్ జయంతి వేడుకలను నింబోలిఅడ్డ కార్యాలయంలో గురువారం పొదుపు సంఘాల మహిళలతో నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. అహల్యాబాయి మహిళా లోకానికి చేసిన సేవలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, కిలారి, మనోహర్, అనంతలక్ష్మి, జ్యోతి, లావణ్య, తార, వాసు, అరవింద్, భీమ్‌రాజ్, శాంతాబాయి, వరలక్ష్మి, రవియాదవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

అంబర్‌పేట, మే 29 : బాగ్‌అంబర్‌పేట శ్రీ షర్డీ సాయి బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా సాయిబాబా దేవాలయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న సంస్థాన్ ప్రస్తుతం సామాజిక బాధ్యత కూడా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో కంప్యూటర్ శిక్షణను కూడా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన, ప్రత్యేక కారణాలతో చదువు కొనసాగించలేని పదో తరగతి పాస్/ఫెయిల్, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన వయోపరిమితి 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఈ శిక్షణ ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. యువతీ, యువకులకు ప్రత్యేకంగా శిక్షణ బ్యాచులు ఉంటాయన్నారు. ఆసక్తి గలవారు బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిర్డీ సాయి బాబా సంస్థాన్‌లో గానీ ఫోన్ నంబర్: 040-27424824, 8374334546లో సంప్రదించాలని కోరారు.

106 షాదీముబారక్ చెక్కుల పంపిణీ

షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం, మే 29 : కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని టోలిచౌకి, నానల్‌నగర్ ప్రాంతాలలో నివసించే 106 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్, కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్